
లింగంపల్లి చౌరస్తాలో పార్టీ జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

# ఎల్కతుర్తికి గులాబీ దండు

అంబర్‌పేట/ కాచిగూడ/ గోల్నాక, ఏప్రిల్ 27: బీఆర్‌ఎస్ రజతోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన భారీ బహిరంగసభకు అంబర్‌పేట నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి మొత్తం 55 బస్సులు, 200 కార్లలో పార్టీ శ్రేణులు బయలుదేరారు. ముందుగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కాచిగూడలోని లింగంపల్లి చౌరస్తా, నల్లకుంట డివిజన్ ఫీవర్ హాస్పిటల్ చౌరస్తా, బాగ్‌అంబర్‌పేట డివిజన్ రెడ్‌బిల్డింగ్ చౌరస్తాలలో పార్టీ జెండాలను ఎగురవేశారు. ఫీవర్ దవాఖాన చౌరస్తాలో కేక్ కట్ చేశారు. అలాగే బాగ్‌అంబర్‌పేట డివిజన్ రెడ్ బిల్డింగ్ చౌరస్తాలో బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే డివిజన్ కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డితో కలిసి బస్సులో సభకు వెళ్లారు.


బాగ్‌అంబర్‌పేటలో కార్పొరేటర్ పద్మారెడ్డితో కలిసి జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్


నల్లకుంటలో జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్


గోల్నాకలో పార్టీ జెండాను ఎగురవేసిన కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్


లింగంపల్లి చరస్తాలో లడ్డూలు పంచిపెడుతున్న ఎమ్మెల్యే వెంకటేశ్


అంబర్‌పేటలో జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్


అలీకేఫ్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులతో మహమూద్‌అలీ


మాసబ్‌ట్యాంక్ నుంచి వెళ్తున్న నాంపల్లి బీఆర్‌ఎస్ నాయకులు


లక్ష్మీనగర్ చౌరస్తాలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు – మెహిదీపట్నం


జియాగూడలో జెండా ఎగురవేస్తున్న నాయకులు యాద శ్రీనివాస్‌గుప్తా


డీమార్ట్ వద్ద జెండాను ఎగురవేసిన మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ


బస్సులో కార్పొరేటర్ పద్మారెడ్డితో కలిసి సభకు వెళ్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్


చార్మినార్: సభకు వెళ్తున్న చంద్రయణగుట్ట నాయకులు


లంగర్‌హౌస్‌లో బస్సుకు జెండా ఊపి ప్రారంభిస్తున్న ఠాగూర్ జీవన్ సింగ్ – మెహిదీపట్నం


కాచిగూడ : చెప్పల్‌బజార్ లో బీఆర్‌ఎస్ జెండా పండుగలో పాల్గొన్న నాగేందర్ బాబ్జి, బబ్లు సింగ్, శేషుపేరి, ఎల్.రమేశ్, మహేశ్‌కుమార్


కార్వాన్‌లో బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న ఠాకూర్ జీవన్ సింగ్


జై తెలంగాణ నినాదాలతో బస్సులో ఎల్కతుర్తి బహిరంగ సభకు బయలుదేరుతున్న కాచిగూడ బీఆర్‌ఎస్ కార్యకర్తలు


కాచిగూడ : జమాల్ బస్తీలో పార్టీ జెండా పండుగలో పాల్గొన్న భీమగాని కృష్ణగౌడ్, భీష్మదేవ్, బీఆర్‌ఎస్ కార్యకర్తలు


అబిడ్స్: బేగంబజార్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న మహేందర్‌కుమార్


అబిడ్స్: సభకు వెళ్తున్న గోషామహల్ నియోజకవర్గం నాయకులు ఆశిష్‌కుమార్ యాదవ్ తదితరులు


చార్మినార్: పురాణ పూల్ వద్ద పార్టీ జెండాను ఎగురవేస్తున్న శ్రీకాంత్


అబిడ్స్: తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న గోషామహల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముఖేష్ సింగ్ తదితరులు


అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్


ఎల్కతుర్తి సభకు బస్సులో వెళ్తున్న గోషామహల్ నియోజకవర్గం నాయకులు ఆనంద్ కుమార్‌గౌడ్, ప్రియగుప్త తదితరులు


అబిడ్స్ : మంగళ్ హాట్ డివిజన్ నుంచి సభకు తరలిన పార్టీ నాయకులు ఆనంద్ సింగ్, పప్పు మాత్రే, మనోహర్ గైక్వాడ్, శ్రీశైలం తదితరులు


మెహిదీపట్నం నుంచి సభకు బయలుదేరుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

## ఉచిత తాగునీటి ట్యాంకర్ ఏర్పాటు


వీరభద్ర స్వామి ఆలయం వద్ద ఉచిత తాగునీటి ట్యాంకర్‌ను ప్రారంభించిన నాగారం వేణుగౌడ్, క్రాంతిసాగర్, ప్రతినిధులు

కార్వాన్, ఏప్రిల్27: ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తన వంతు తోడ్పాటునందించాలని గుడిమల్కాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు నాగారం వేణుగౌడ్ అన్నారు. డివిజన్‌లోని వీరభద్ర స్వామి ఆలయం వద్ద తాను ఏర్పాటు చేసిన ఉచిత తాగునీటి ట్యాంకర్‌ను వీరభద్ర స్వామి ట్రస్ట్ చైర్మన్ అంబటి క్రాంతి సాగర్‌తో కలిసి ప్రారంభించారు. పన్నాలాల్, గోపీసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం


అమ్మవారి ఆలయంలో అన్నదానం చేస్తున్న బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణరావు

అబిడ్స్, ఏప్రిల్ 27: అమావాస్యను పురస్కరించుకొని కోఠిలో అన్నదానం నిర్వహించారు. ఫిరోజ్ గాంధీ పార్క్ వద్ద ఉన్న అమ్మవారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణరావు ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సేన నాయకులు పాల్గొన్నారు.

## శిబ్దాదాస్ ఘోష్ బోధనలు అనుసరణీయం

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 27 : విలువల పతనంతో అవమానీయంగా మారుతున్న సమాజంలో శిబ్దాస్ ఘోష్ బోధించిన కార్మిక సమిష్టి వాదం ఒక్కటే సరైన మార్గమని వక్తలు అభిప్రాయ పడ్డారు. సోషలిస్టు యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవాన్ని రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సైఫాబాద్‌లో గల సామ్రాట్ కాంప్లెక్స్ లోని కార్యాలయంలో నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు భారత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు కె.ఉమ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ విష సంస్కృతిని ప్రోత్సహించేలా మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించడం అవసరమా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆకలిచావులు, రోగాలు పెరుగుతున్న పాలకులు మాత్రం కుబేరుల సంపదను పెంచుకునేలా ప్రోత్సహించడం సిగ్గు చేటని విమర్శించారు.


## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో అభివృద్ధి పనులు



ప్రజలకు అభివృద్ధిని అందించడానికి అధికారులు కృషి చేయాలని కార్వాన్ నియోజకవర్గ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. కార్వాన్ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ బస్తీల్లో అభివృద్ధి పనులకు గాను సబ్ ప్లాన్ నిధులను వినియోగించాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని కోరారు. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ తో ఎమ్మెల్యే భేటీ అయ్యారు. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ప్రతిపాదనలు ఆగిపోయాయని, వాటిని వెంటనే సిద్ధం చేసి నిధులు మంజూరయ్యేలా చేయాలని ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. దీనికి స్పందించిన కమిషనర్ ఇలంబర్తి రూ.9 కోట్లకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. – మెహిదీపట్నం, ఏప్రిల్ 27

## ఉచిత సదుపాయాలు వినియోగించుకోవాలి

కాచిగూడ, ఏప్రిల్ 27: గత కొన్నేళ్లుగా హర్రస్ పెంట ప్రసన్నాంజనేయ దేవాలయంలో పేదలకు సేవలు అందిస్తున్న ఉచిత ఫిజియోథెరపీ శిబిరం, కుట్టు శిక్షణ, పలు వైద్య శిబిరాలు,రీడింగ్,యోగ తదితర ఉచిత సదుపాయాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని హిందూ శ్మశాన వాటిక ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు రాజేందర్ పటేల్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. రాజ్ కుమార్ విగ్, సాయి గిరిధర్, బి.కృష్ణ గౌడ్, అనిల్, రతన్ విద్యాసాగర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాజేందర్ పటేల్‌గౌడ్, ప్రతినిధులు


నృత్య గురువులను సత్కరిస్తున్న నిర్వాహకులు

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 27. విజయ మాధవి సేవా సాంస్కృతిక అకాడమీ ఆధ్వర్యంలో తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆదివారం ఇంటర్నేషనల్ డ్యాన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం నృత్య కళావికాసానికి కృషి చేస్తున్న గురువులను, కార్యక్రమానికి హాజరైన అతిథులను ఘనంగా నిర్వాహకురాలు విజయ మాధవి కిషోర్ సత్కరించారు.

## మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని..



ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ గౌలిగూడ రామ్ మందిర్ వద్ద తెలంగాణ జైస్వాల్ సేవా సమితి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్, సమితి ప్రతినిధులు నితిన్ జైస్వాల్, సవిత జైస్వాల్, అక్షయ్ జైస్వాల్, శరత్, రవి, అశోక్, అమిత్, రాజేందర్, పప్పు, ధీరజ్, దీపరాజ్, రణధీర్, రితిక్, నమిష్, అమ్రిష్ తదితరులు పాల్గొన్నారు. – అబిడ్స్, ఏప్రిల్ 27